# తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు పరిశీలిస్తాం



## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

- శంషాబాద్ ఎయిర్ పోర్టులో విమానయాన భద్రతా వారోత్సవం
- హాజరైన కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు
- శంషాబాద్ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు చంద్రబాబే ఆద్యుడని వెల్లడి

-2లో

పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 11 ఆగస్టు 2024 పేజీలు 8



మైసమ్మగూడ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీలో ఫర్నీచర్ ధ్వంసం.

# మైసమ్మగూడా విద్యార్థి మృతిపై.. అనుమానాలు..!



అనుమానాస్పదంగా మృతిచెందిన విద్యార్థి అరుణ్ కుమార్..

## మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీపై విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 10:** మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం మైసమ్మగూడ లోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థి మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీపై విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.. రెండు రోజుల క్రితం అనుమానాస్పదంగా విద్యార్థి మృతిపై ఎస్ఎఫ్ఐ తీవ్రంగా స్పందిస్తూ ప్రకటన విడుదల చేశారు.. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తుంది. అనేకమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, విద్యార్థులవి ఆత్మహత్యలు కాదని..! మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్వహాకుల హత్యలు అంటూ విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఆరోపించింది..

-2లో

- యూనివర్సిటీ నిర్వాహకులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు..
- విద్యార్థుల ఆత్మహత్యలకి కళాశాల యజమాన్యమే బాధ్యత వహించాలి..
- లక్షల్లో డబ్బులు వసూళ్ళు చేస్తూ విద్యార్థులు తినే భోజనంలో పురుగులు వస్తున్నాయని ఆరోపణ..
- మైసమ్మగూడా మల్లారెడ్డి కళాశాలలపై ఎస్ఎఫ్ఐ తీవ్ర ఆరోపణలు చేస్తూ పత్రికా ప్రకటన..

## కాంగ్రెస్, గులాబీ మధ్య సోషల్ మీడియా వార్

-4లో...

## కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు

-4లో...

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

## ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 10:** పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ 7వవార్డు లోని ఎస్వి నగర్ కాలనీకి చెందిన శివ కుమార్ వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 38,500 ల చెక్కును శనివారం మల్లారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నీది ఆర్థికంగా బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.



# మైసమ్మగూడా విద్యార్థి మృతిపై.. అనుమానాలు..!

**మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్..**



స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి కార్తీక్, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో మృతి చెందిన అరుణ్ కుమార్ అనే విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.. మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ, ఇంజనీరింగ్ యూనివర్సిటీ, కళాశాలలో విద్యార్థులు, ఈ మధ్యకాలంలో ఎక్కువమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.. విద్యార్థులు ఆత్మహత్యలకు ప్రధాన కారణం కళాశాలల యజమాన్యమే అంటూ ఆరోపించారు.. లక్షల్లో డబ్బులు వసూళ్ళు చేస్తూ విద్యార్థులకు హాస్టల్లో తినే భోజనంలో పురుగులు వస్తున్నాయని పలుమార్లు విద్యార్థులు పోరాటాలు నిర్వహించారు. విద్యార్థులు పోరాటం చేస్తున్నప్పటికీ..! రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకుండా విద్యాని వ్యాపారంగా మార్చిన మల్లారెడ్డి కళాశాలల్లో గుర్తింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. మెరుగైన విద్యతో పాటు, నాణ్యమైన భోజన సౌకర్యాలు అందించకుండా..! లక్షల్లో దోపిడి చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డిపై చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థి మృతికి కారణమైన మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ గుర్తింపుని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని కళాశాలల్లో లక్షలు చెల్లించి అడ్మిషన్ తీసుకుంటే..! మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ యజమాన్యం విద్యార్థులజీవితాలతో చెలగాటమాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా విద్యార్థులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉండాలని మల్లారెడ్డి విద్యాసంస్థలపై విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.. మల్లారెడ్డి విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా పెద్ద ఎత్తున పోరాటం రూపొందిస్తామని హెచ్చరించారు.

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు పరిశీలిస్తాం:

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాదులోని శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో నేడు విమానయాన భద్రత వారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నారా చంద్రబాబునాయుడు హయాంలోనే శంషాబాబ్ ఎయిర్ పోర్టుకు అంకురార్పణ జరిగిందని అన్నారు. చంద్రబాబు విజన్ కారణంగానే శంషాబాద్ ఎయిర్ పోర్టు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోగలిగిందని వివరించారు. నాడు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు భూమి కేటాయించిన సమయంలో, అంత భూమి ఎందుకు కేటాయించారని కొందరు విమర్శించారని తెలిపారు. ఇప్పుడీ విమానాశ్రయం ఎంతటి పేరుప్రఖ్యాతులు సంపాదించుకుందో అందరికీ తెలుసని పేర్కొన్నారు. ఇక, తెలంగాణలో కొత్త ఎయిర్ పోర్టుల ఏర్పాటుకు పరిశీలిస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతా వారోత్సవంలో పాల్గొన్న సందర్భంగా రామ్మోహన్ నాయుడు శంషాబాద్ ఎయిర్ పోర్టులో మొక్కలు నాటారు. అందరూ మొక్కలు నాటాలన్నది ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు అని, పర్యావరణ పరిరక్షణలో మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమని వివరించారు.

## రాఖీ పండుగకు టీజీ ఆర్టీసీ కీలక నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్టంలోని మహిళామణులకు టీజీ ఆర్టీసీ ఒక తీపి కబురు అందించింది. రాఖీ పండుగను పురస్కరించుకొని తమ తోబుట్టువులకు రాఖి పంపేలా అవకాశం కల్పించనుంది ఏడాదంతా ఎక్కడున్నా ఆ ఒక్క రోజైనా కచ్చితంగా అన్నాచెల్లెల్లు, అక్కతమ్ముళ్లు కచ్చితంగా కలుసుకొని రాఖీతో తమ బంధాన్ని చాటుకుంటారు. అయితే దూరంగా ఉన్న వారికి రాఖీ ద్వారా తమ బంధాన్ని పంచుకునేలా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. 24 గంటల్లో రాఖీలు డెలివరీ అయ్యేలా ప్లాన్ చేసింది. ఇందులో భాగంగానే రాఖీ పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచి కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లు తెరిచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం అంతా సిద్ధంగా ఉన్నా రాఖీల రవాణాకు సంబంధించి ఇంకా ధరను ఖరారు చేయలేదు. ఉన్నతాధికారుల అనుమతి కోసం చూస్తున్నారు. అయితే ఇందుకోసం ఎంత ఛార్జీలు వసూలు చేస్తారన్న దానిపై వచ్చే నేడు స్పష్టత రానుంది.

దూర ప్రాంతాల్లో ఉన్న తమ తోబుట్టువులకు రాఖీలను సులభంగా పంపించేందుకు ఆర్టీసీ కార్గో ద్వారా వీలు కల్పించనున్నారు. రాఖీలతో పాటు స్వీట్ బాక్సులు, బహుమతులు, ఇతర సామగ్రిని కూడా పంపే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. కేవలం తెలంగాణ మాత్రమే కాకుండా

పొరుగు రాష్టాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు కూడా రాఖీలను పంపించుకునే వెసులుబాటు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని బస్టాండ్స్‌లోని కార్గో సెంటర్స్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా కార్గో సెంటర్స్‌లో ప్యాకింగ్‌ను ఇచ్చిన 24 గంటల్లోనే డెలివరీ చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టారని అధికారులు పేర్కొన్నారు.

# జిల్లా అధ్యక్షునిగా రేబెల్లి శ్రీనివాస్‌ను ఎంపిక చేయాలి..

## 14 మండలాల ఆర్యవైశ్య సంఘాల సంపూర్ణ మద్దతు ఉంది..








**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగస్ట్ 10** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వివిధ జిల్లాలకు ఎన్నికల అధికారులను నియమించింది. ఈ క్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారిగా చింతల రవికుమార్ గుప్తా ను నియమించారు. ఆశావాహులు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. కాప్రా సర్కిల్ కుషాయిగూడ కు చెందిన రేబెల్లి శ్రీనివాస్ గుప్తా మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష పదవి దక్కించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని 14 మండలాల కమిటీలు, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య బస్తీ సంఘాల ముఖ్య నాయకుల మద్దతు కూడగట్టుకునేందుకు శనివారం ఈసీఐఎల్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఇష్టగోష్టి నిర్వహించా రు. ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా హాజరయ్యారు. సమావేశానికి హాజరైన సభ్యులందరూ రెబెల్లి శ్రీనివాస్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి దారం సతీష్ గుప్తా, కార్యనిర్వాక కార్యదర్శి బచ్చు ప్రమోద్ గుప్తా, పొలిటికల్ చైర్మన్ కటకం శేఖర్ గుప్తా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త, వ్యవస్థాపక మెంబర్షిప్ కమిటీ చైర్మన్ దారం వెంకటేశం గుప్త, కాప్రా మండల్ అధ్యక్షులు రేణిగుంట బాల మహేష్ గుప్తా, షామీర్పేట్ మండల్ అధ్యక్షులు కొవ్వూరు విశ్వేశ్వర్ గుప్తా, మేడ్చల్ మండల్ అధ్యక్షులు కొమురవెల్లి బద్రీనాథ్ గుప్తా, అల్వాల్ మండల అధ్యక్షులు మంచాల రవీందర్ గుప్తా, వివిధ మండల, బస్తీల సంఘ సభ్యులు, వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజ్గిరి సభ్యులు గంప కృష్ణ గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రామిణి తిరుమలేష్ గుప్తా, అన్నంగనూరి అశోక్ గుప్తా, బాచెల్లి నవీన్ గుప్తా ఇతరులు పాల్గొన్నారు.

# ఎంజీఎంలో పసికందును కుక్కలు పీక్కుతిన్న ఘటనపై తీవ్రంగా స్పందించిన హరీశ్ రావు

రాష్ట్రంలో వీధికుక్కల దాడులు విపరీతంగా పెరిగాయన్న హరీశ్ రావు

ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోవడం లేదని విమర్శ

వీధికుక్కల దాడులను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శ




**హైదరాబాద్ పెన్ పవర్:**వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో నిన్న నాలుగు రోజుల పసికందును కుక్కలు పీక్కుతిన్న ఘటనపై సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో వీధికుక్కల దాడులు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నిన్న వరంగల్‌లో, అంతకుముందు నార్సింగిలో దివ్యాంగ చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేశాయని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నంలో నాలుగేళ్ల చిన్నారి చనిపోయిందని వాపోయారు.

8 నెలల కాలంలో 343 కుక్క కాటు ఘటనలు జరిగాయన్నారు. వీధి కుక్కల దాడులపై పలుమార్లు హైకోర్టు హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రను వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో చిన్నారులు మృతి చెందుతుంటే... ఇలాంటి హృదయవిదారక ఘటనలపై ప్రభుత్వం చలించకపోవడం అమానవీయం అన్నారు. రాష్ట్రంలో కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడమనేది సాధారణ అంశంగా ప్రభుత్వం భావిస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు. కుక్క కాటు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిలిపివేయడంతో పారిశుద్ధ్య నిర్వహణ పడకేసిందన్నారు. చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో వీధికుక్కల బెడద మరింత ఎక్కువైందన్నారు. పట్టణ ప్రాంతాల్లో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేకుండా పోయిందన్నారు. అదే సమయంలో సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా అసలు సరిగా పనిచేయడం లేదని విమర్శించారు. దీంతో వీధి కుక్కల సంతానం విపరీతంగా పెరిగి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం.. ఏఈ రామకృష్ణ



**మేడ్చల్ జిల్లా బ్యూరో , పెన్ పవర్, ఆగస్టు 10:** విద్యుత్ మరమ్మతుల కారణంగా కుషాయిగూడ సబ్ స్టేషన్ పరిధి, సాయిబాబా టెంపుల్11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తా జీనియ హాస్పిటల్ ఏరియా ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాలలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కుషాయిగూడ రామకృష్ణ తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## ఈనెల 13న హైదరాబాదుకు.. మంద కృష్ణ మాదిగ..

ఘన స్వాగతం పలకాలని మాదిగ సోదరులకు ఎమ్మార్పీఎస్ పిలుపు..




**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 10:** మంద కృష్ణ మాదిగ డిల్లీలో ఏబిసిడీ వర్గీకరణ సాధించి హైదరాబాదుకి వస్తున్న తరుణంలో స్వాగతం పలుకడానికి మాదిగ సోదరులు వేలాది సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేయాలని ఎమ్మార్పీఎస్ కుత్బుల్లాపూర్ నాయకులు పిలుపునిచ్చారు.. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంలో భాగంగా ఆగస్టు 1వ తేదిన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును.. మంద కృష్ణ మాదిగ డిల్లీకి వెళ్లి వర్గీకరణ సాధించిన నేపథ్యంలో ఈ నెల 13న తిరిగి హైదరబాద్‌కి వస్తున్న నేపథ్యంలో మాదిగ ఉపకులాలు వేలాది సంఖ్యలో హాజరై మంద కృష్ణ మాదిగకు అభినందనలు తెలిపారు.. సాధించుకున్న ఏబిసిడి వర్గీకరణను కాపాడుకోవాలంటే వర్గీకరణ వ్యతిరేకులకు ఒక గుణపాఠంగా ర్యాలీ ఉండేవిధంగా తెలియజేయాలని అన్నారు.. ఇంచార్జీ చిన్న వెంకటేష్, అధికార ప్రతినిధి సిలివేరు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రసమల్ల యాదగిరి, బూరు రవి, ఎం జె ఎఫ్ డప్పు రామస్వామి, తిరుపతి, యాకన్న, కృష్ణ ఏరోల్ల, అబ్రహం, సలోమి పద్మ అరుణ శ్రావణి కళ్యాణ్ కార్యక్రమంలో తదితరులు పాల్గొని ఈనెల 13న ర్యాలీని విజయవంతం చేయాలని అని పిలుపునిచ్చ

# కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, నిజామాబాద్, ఆగస్టు 10 కుప్పలు తెప్పలుగా నోట్ల కట్టలు.. వాటిని లెక్కించేందుకు యంత్రాలు.. అవి లెక్కించినా ఒక పట్టానా లెక్క అంతు పట్టలేదు. ఆ నగదే అలా ఉందనుకుంటే.. దానికి బంగారం తోడైంది. ఒక్కో నెక్లెస్ ఒక్కో తీరుగా ఉంది. ఆ డిజైన్లు చూస్తుంటే అధికారులకు మతి పోయినంత పనయింది. ఇలా బంగారం, నగదు మొత్తం గా లెక్కిస్తే ఏసీబీ అధికారులకు దాదాపు మూర్ఛ వచ్చినంత పనైంది.. ఉదయం నుంచి మొదలుపెడితే సాయంత్రం పొద్దుపోయేదాకా లెక్కిస్తే గాని ఆ సొమ్ము అంచనా ఎంత అనేది అర్థం కాలేదు. విడతల వారీగా అధికారులు లెక్కించిన తర్వాత.. ఆ సొమ్ము విలువ ఎంతో తేలింది.. ఇంతకీ ఆ సొమ్ము ఏదో మద్యం షాపుల టెండర్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చింది కాదు.. విలువైన భూముల అమ్మకం ద్వారా వచ్చింది అంతకన్నా కాదు.. ఇంతకీ ఆ డబ్బు, ఆ బంగారం ఎక్కడ దొరికాయి? ఎందుకు అధికారులు ఆ స్థాయిలో తీవ్రంగా శ్రమించి లెక్క పెట్టారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ కథనం.లంచం అనే మహమ్మారి సమాజాన్ని పట్టిపీడిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని చేయాలన్నా లంచం ఇవ్వడం అనేది పరిపాటిగా మారింది. ఠాగూర్ సినిమాలో చిరంజీవి చెప్పినట్టు.. ప్రతి పనికి లంచం అనేది సర్వసాధారణమైపోయింది. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, మున్సిపల్ శాఖలో అవినీతి తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఏసీబీకి విస్తృత అధికారాలు ఇవ్వడంతో ఆ



శాఖకు చేతినిండా పని దొరికింది. దీంతో ప్రతిరోజు ఏదో ఒక అధికారిని వారు పట్టుకుంటున్నారు. ఆ పట్టుకుంటున్న సమయంలో భారీగా నగదును స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే ఏసీబీ చరిత్రలో తొలిసారిగా భారీగా నగదు చేసుకొని.. అధికారిని అదుపులోకి తీసుకున్నారు. నిజామాబాద్ జిల్లాలో నగర పాలక సంస్థలో అవినీతి తారాస్థాయికి చేరిందని ఏసీబీ అధికారులకు ఇటీవల వరుసగా ఫిర్యాదులందాయి. ఆ ఫిర్యాదుల ఆధారంగా సమాచారాన్ని సేకరించిన ఏసీబీ అధికారులు శుక్రవారం రంగంలోకి దిగారు. నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ నరేందర్ నివాసం పై ఏసీబీ అధికారులు మూకుమ్మడిగా దాడులు చేశారు.దాదాపు పదిమంది అధికారుల బృందం శుక్రవారం ఉదయం నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ నివాసంలోకి చేరుకున్నారు. అనంతరం నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ కుటుంబ సభ్యుల ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారు. స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించారు. వారి భద్రత మధ్య నిజామాబాద్ మున్సిపల్ సూపరింటెండెంట్ నివాసం లో సోదాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కోట్ల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అధికారుల సోదాల్లో నరేందర్ ఆదాయానికి మించిన ఆస్తులు బయటపడ్డాయి. ఈ తనిఖీలలో భారీగా నగదు లభ్యమైంది. నరేందర్ ఇంట్లో 2.93 కోట్ల నగదు, రూ 1.10 కోట్ల బ్యాంక్ బ్యాలెన్స్ ను గుర్తించారు. 1.10 కోట్ల నగదు బ్యాలెన్స్ నరేందర్, అతడి భార్య, అతడి తల్లి ఖాతాలో ఉన్నాయి. నగదు మాత్రమే కాకుండా 51 తులాల బంగారాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇది మాత్రమే కాకుండా 17 ప్రాంతాలలో స్థిరాస్తులు ఉన్నట్టు గుర్తించారు. బహిరంగ మార్కెట్ ప్రకారం వాటి విలువ 1.98 కోట్లు ఉంటుందని అధికారులు లెక్క తేల్చారు. ఇప్పటివరకు మొత్తం 6.07 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ అధికారులు ప్రకటించారు. అనంతరం నరేందర్ ను అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం విచారణ నిమిత్తం ఏసిబి కోర్టుకు తరలించారు.ఇక నిజామాబాద్ నగరపాలకంలో నరేందర్ చాలా ఏళ్లుగా పనిచేస్తున్నాడు. పైసలు ఇస్తేనే పనిచేస్తాడని అపవాదు అతనిపై ఉంది.

గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ పెద్దల అండదండలతో అతడు రెచ్చిపోయాడని ఆరోపణలు ఉన్నాయి. ఇతడు మాత్రమే కాకుండా, ఇతడి పై ఉన్న అధికారులు సైతం లంచావతారులేనని తెలుస్తోంది. అయితే వారిపై కూడా ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో.. త్వరలోనే వారిపై కూడా దాడులు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు ఏసీబీ చరిత్రలో రెవెన్యూ అధికారుల వద్దనే భారీగా ఆస్తులు స్వాధీనం చేసుకున్నారు. కానీ తొలిసారిగా పురపాలక శాఖకు చెందిన ఒక కీలక అధికారుల నుంచి ఈ స్థాయిలో ఆస్తులు స్వాధీనం చేసుకోవడం.. ఇదే తొలిసారి.

# కాంగ్రెస్, గులాబీ మధ్య సోషల్ మీడియా వార్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, హైదరాబాద్, ఆగస్టు 10 :** రాజకీయాల్లో ఇప్పుడు ప్రతిపక్షమంటే రోడ్డెక్కి పోరాటం చేయాల్సిన పని లేదు. ఆ పని చేయాల్సినప్పుడు చేయవచ్చు..కానీ రోజూ సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై విరుచుకుపడవచ్చు. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ఉన్న నిర్మాణాత్మక సోషల్ మీడియా సైన్యం ప్రభుత్వంపై ఓ రకమైన యుద్ధం చేస్తోంది. సోషల్ మీడియా సైన్యానికి రూల్స్ ఏమీ ఉండవు. ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు పెంచడానికి ఎలాంటి వార్త ఉపయోగపడుతుందో.. అలాంటి దాన్ని తెరపైకి తెచ్చి ప్రచారం చేయడమే. ప్రభుత్వం సీరియస్ అయి కేసులు పెడితే అదో అడ్వాంటేజ్ కానీ.. మైనస్గా భావించడం లేదు. ఫలితంగా ప్రభుత్వంపై ఎటాక్ అంతకంతకూ పెరిగిపోతోంది. దీనికి కౌంటర్ ఇవ్వడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా బలం సరిపోవడం లేదు. ఆ విషయం స్పష్టంగానే కనిపిస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారు. అధికార, మంత్రుల బృందంతో ఆయన వెళ్లారు. పెట్టుబడుల ఆకర్షణలో గత పదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వంలో అత్యంత క్రియాశీలకంగా పని చేసిన అధికారి జయేష్ రంజన్. కేటీఆర్ ఎప్పుడు విదేశీ పర్యటనకు వెళ్లినా ఆయనే పక్కన ఉంటారు. మొత్తం పెట్టుబడుల వ్యవహారాలు, ఎంవోయూలు..చర్చలు ఆయన పర్యవేక్షణలో జరుగుతాయని అధికారులు అందరికీ తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆయనకు ప్రాధాన్యం తగ్గలేదు. బీఆర్ఎస్ హయాంలో ఎంత ప్రాధాన్యం ఉందో.. కాంగ్రెస్ హయాంలోనూ అంత కంటే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. తాజాగా రేవంత్ పర్యటనను కూడా ఆయనే సమన్వయ పరుస్తున్నారు. పెట్టుబడుల ప్రతిపాదనలు, ఎంవోయూలను ఆయన దగ్గరుండి చూసుకుంటున్నారు. అయితే స్వచ్ఛబయో అనే ఓ కంపెనీతో చేసుకున్న ఎంవోయూ వివాదాస్పదమయింది. ఆ కంపెనీ ఇటీవలే ప్రారంభించారని దానికి రేవంత్ సోదరుడు యజమానికి బీఆర్ఎస్ సోషల్ మీడియా బయట పెట్టి అసలు రేవంత్ సర్కార్ చేసుకుంటున్న ఒప్పందాలన్నీ ఫేక్ అని ప్రచారం ఉద్ధృతంగా చేసింది. దీంతో జయేష్ రంజన్ స్వయంగా వివరణ ఇస్తూ వీడియో విడుదల చేయాల్సి వచ్చింది. కేటీఆర్ తమ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని అత్యంత పటిష్టంగా నిర్మించుకున్నారు. వ్యవస్థీకృతమైన సోషల్ మీడియా విభాగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉంచుకున్నారు. పార్టీ కోసం విస్తృతంగా సోషల్ మీడియాలో పని చేసే వారు హైదరాబాద్ లో మాత్రమే కాదు.. ప్రపంచంలో అనేక దేశాల్లో ఉంటారు. వీరందర్నీ కోఆర్డినేట్ చేసే వ్యవస్థను కూడా పకడ్బందీగా నియమించుకున్నారు. అందుకే ఓ అంశాన్ని ట్రెండ్ చేయాలంటే.. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇట్టే చేసేస్తుంది. సోషల్ మీడియా ప్రభావం తెలుసు కాబట్టి.. కేటీఆర్ ఓడపోయిన తర్వాత కూడా సోషల్ మీడియా బలహీనపడకుండా చూసుకుంటున్నారు. దానికి ఇప్పుడు ప్రతిఫలం కనిపిస్తోంది . కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చికాకు పెట్టడంలో సోషల్ మీడియా విభాగమే కీలకంగా ఉంది. కేసులు అయినా ఎవరూ భయపడటం లేదు. రాజకీయాల్లో నిజమా.. ఫేకా అన్నదానికి ఇప్పుడు విలువలేదు. ఎంత మంది ప్రజల్ని నమ్మించగలమన్నదే కీలకం. ప్రభుత్వంపై అపోహలు.. వ్యతిరేకత పెంచగలిగితే ఎలాంటి అవకాశాన్ని అయినా వదలరు. గత ఐదు నెలల కాలంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్ని ప్రచారాలు చేసిందో లెక్కే లేదు. కరెంట్ ఉండదన్న దగ్గర నుంచి.. ప్రతి సమస్యనూ భూతద్దంలో చూపించడం ప్రారంభించారు. చివరికి మంత్రులు కూడా స్పందించాల్సి వచ్చింది. అయితే.. బీఆర్ఎస్ సోషల్ మీడియాకు.. తమ సోషల్ మీడియా ద్వారా కౌంటర్ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో వెనుకబడిపోయింది. కౌంటర్లు ఇవ్వలేకపోతున్నామని .. అనిపించడంతో .. కొత్తగా టీమ్ముల్ని ఎంపిక చే?సకోవాలని అనుకుంటున్నారు. సోషల్ మీడియా ప్రచారంలో ఇన్నోవేటివ్ ఆలోచనలతో ఉండే.. రాజకీయ వ్యూహకర్త.. సునీల్ కనుగోలును ఈ అంశంలో సంప్రదించారని ఆయన త్వరలోనే లీడ్ తీసుకుంటారని.. కాంగ్రెస్ సోషల్ మీడియా కష్టాలు తీరిపోతాయని అంటున్నారు. అయితే ఇప్పటికైతే బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆరోపణలు చేయడం... కాంగ్రెస్ వివరణ ఇచ్చుకోవడంతోనే సరిపోతోంది.

# ఆదిలాబాద్ జిల్లాలో వైరల్ ఫీవర్స్



**అదిలాబాద్,స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఆగస్టు 10** ఆదిలాబాద్ జిల్లాలో వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ) నుంచి బోధనాస్పత్రుల దాకా రోజూ వేలాది మంది ఔట్ పేషెంట్లు క్యూకడుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నవారి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటోంది. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి కేసులూ నమోదవుతున్నాయి.

విష జ్వరాలకు తోడు డెంగ్యూ సైతం విస్తరిస్తోంది. ఇప్పటివరకు నిర్మల్ జిల్లాలో 14 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి పరీక్షల కోసం వస్తున్న వారిలో దాదాపు వంద మంది జ్వరాలతో బాధపడుతున్నవారు ఉంటున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు వేల మందికిపైగా వైరల్ జ్వరాలతో బాధపడుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వర్షాలు కురవడంతో గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాల్లో పారిశుధ్యం లోపించడం, దోమలు విజృంభిస్తుండడంతో ప్రజలు విష జ్వరాల బారినపడుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో వైద్యాధికారులు ప్రత్యేక సేవలు అందిస్తున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికోసం ఓపీ విభాగాన్ని కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దీనికి తోడుగా డెంగ్యూ జ్వర బాధితులకు ప్రత్యేక సేవలందించేందుకు 20 పడకలతో కూడిన స్పెషల్ వార్డును ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఈ వార్డులో 8 మందికి పైగా డెంగ్యూ బాధితులు ట్రీట్మెంట్ తీసుకోగా, వారిలో నలుగురు డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం మరో నలుగురు చికిత్స పొందుతున్నారు. అలాగే వివిధ పీహెచ్సీల పరిధిలో మరో 6 పాజిటివ్ కేసులు నమోదైనట్లు డీఎం అండ్ హెచ్ అధికారులు చెబుతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రితో పాటు భైంసా, ఖానాపూర్ ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నీ ప్రతిరోజు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. జ్వరాలతో బాధపడుతున్న రోగులు ఉదయం 9 గంటల నుంచే ఇక్కడి ఓపీ విభాగాల్లో క్యూ కడుతున్నారు. పట్టణాల్లోని ప్రైవేట్ హాస్పిటళ్లలోనూ జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. ఉమ్మడి ఆదిలాబాద్ లోని నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాలలోని అన్నీ గ్రామాల్లో ఇదే తంతు కొనసాగుతోంది. దగ్గు, జలుబు, ఫ్లూ, విషజ్వరాలు, డెంగీ ఫీవర్ లు తదితర అంటూ వ్యాధులతో ఆసుపత్రులు కిటకిటలాడుతూన్నాయి. విస్తారంగా వర్షాలు కురవడంతో వర్షపు నీటి నిల్వలు దోమలకు ఆవాసలుగా మారాయి. పరిసరాల పరిశుభ్రత లేకుండా పోవడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. పారిశుధ్య అవగాహనా కార్యక్రమలు చేపడుతున్నప్పటికి లాభం లేకుండాపోతోంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి సుమారు 60 కేసులు నమోదు అయ్యాయి. రోగులు ప్రభుత్వ ఆసుపత్రులు కంటే ప్రైవేటు ఆసుపత్రులను ఎక్కువగా ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గత నెలరోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్మల్, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 10వేల మంది రోగులు వైద్య పరీక్షలు చేసుకున్నారని ఆసుపత్రి రికార్డులు చెబుతున్నాయి

# సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక వెబ్ సైట్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,హైదరాబాద్, ఆగస్టు 10:** సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్ నిర్వహిస్తోంది. 'నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్'లో బాధితులు ఫిర్యాదులు చేయవచ్చు. దేశంలో సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, వర్క్ ఫ్రమ్ హోమ్, యూట్యూబ్ వీడియోలు, కొరియర్ సర్వీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా బాధితులు భారీ మొత్తంలో నష్టపోతున్నారు. అయితే సైబర్ మోసానికి గురైతే వెంటనే ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఇలా చేస్తే కొద్దో గొప్పో కోల్పోయిన డబ్బును తిరిగి పొందేందుకు అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్ స్కామ్‌ల బారిన పడితే దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయొచ్చు. లేదంటే సంబంధిత వెబ్‌సైట్‌లో కంప్లైంట్ రిజిస్టర్ చేయవచ్చు.

నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్'లో బాధితులు ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయవచ్చు. ఈ వెబ్‌సైట్ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయి. 1930 హెల్ప్ లైన్ నంబర్‌కి సైతం కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వొచ్చు. అయితే ఘటన జరిగిన 24 గంటల్లోపే ఈ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి. అప్పుడే సదరు ట్రాన్సాక్షన్లను ట్రాక్ చేసేందుకు అధికారులకు వీలుంటుంది. మోసపోయామని తెలిస్తే ఏ మాత్రం సందేహించకుండా వెను వెంటనే రిపోర్ట్




చేయడం మంచిది. వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేసే ప్రాసెస్ చూద్దాం.

ముందు వెబ్ బ్రౌజర్ ఓపెన్ చేసి ష్ట్రబిబిజూబ://ఇ‌ఎవవతీఇతీతిఎవ.ణనీల.తిని . పోర్టల్‌కి వెళ్లాలి. హోమ్ పేజీలోకి వెళ్లి 'ఈతిశ్రీవ జీ ఇనీఎజూశ్రీజీతినిబి' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

ఇక్కడ కొన్ని నియమాలు, షరతులను చూపిస్తుంది. వీటిని చదివి యాక్సెప్ట్ చేసి, 'ఖీవజూనీతీబి నీబిష్ట్రవతీ ఇ‌ఎవవతీఇతీతిఎవ' అనే బటన్‌పై క్లిక్ చేయాలి.

తర్వాత 'ఇతిబితిళివని శ్రీనీణతిని' ఆప్షన్ సెలెక్ట్ చేసి.. మీ పేరు, ఫోన్ నంబర్, ఈ- మెయిల్ వంటి వివరాలను ఎంటర్ చేయాలి. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీ ఎంటర్ చేసి అక్కడున్న క్యాప్చా కోడ్‌ను బాక్సులో ఫిల్ చేసి సబ్మిట్ బటన్ నొక్కాలి. తర్వాతి పేజీలోకి తీసుకెళ్తుంది. ఇప్పుడు అసలు ప్రక్రియ మొదలవుతుంది.

ఈ పేజీలో ఒక ఫారం కనిపిస్తుంది. మీకు జరిగిన సైబర్ మోసం గురించి ఈ ఫారంలో పేర్కొనాలి. అయితే, ఇందులో 4 సెక్షన్లు ఉంటాయి. సాధారణ సమాచారం, బాధితుల సమాచారం, సైబర్ నేరానికి సంబంధించిన సమాచారం, ప్రివ్యూ సెక్షన్‌లు ఉంటాయి.

ప్రతి సెక్షన్‌లో అడిగిన వివరాలను సమర్పిస్తూ ప్రక్రియను పూర్తి చేయాలి. మొదటి 3 సెక్షన్లు పూర్తయ్యాక ప్రివ్యూ సెక్షన్‌లో మళ్లీ ఒకసారి వెరిఫై చేయాలి. అన్ని వివరాలు సరిగ్గానే ఉన్నాయని భావిస్తే సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం ఘటన ఎలా జరిగిందనే వివరాలు నమోదు చేయాలి. నేరానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లు, ఫైల్స్ వంటి ఆధారాలు, సాక్ష్యాలు ఉంటే వాటిని పొందుపర్చాలి. వివరాలు సేవ్ చేసి నేరగాళ్ల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే ఫిల్ చేయాలి.

చివరికు ఒకసారి అప్లికేషన్ వెరిఫై చేసుకుని సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే, కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది. కంప్లైంట్ ఐడీతో పాటు ఇతర వివరాలతో కూడిన ఇ మెయిల్ వస్తుంది. ఆ తర్వాత అధికారులు దర్యాప్తు ప్రారంభిస్తారు.

## సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో పంచాయితీ ఎన్నికలు..?



**హైదరాబాద్, స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఆగస్టు 10** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పంచాయతీ పాలకవర్గాల కాలపరిమితి ముగిసి ఆరు నెలలు దాటడంతో ఇక ఆలస్యం చేయకూడదని భావిస్తోంది. ఇప్పటి వరకు అందుతున్న సమాచారాన్ని బట్టి పంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు దాదాపుగా సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ కసరత్తు చేస్తోంది. అధికారులు ఎన్నికలు నిర్వహించే తేదీలు, ఓటర్ల జాబితా ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. వారం రోజుల పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు బయలు దేరి వెళ్లారు. ఆయన తిరిగి వచ్చేసరికి పంచాయతీ ఎన్నికల నిర్వహణ అంశం కొలిక్కి వస్తుందని చెబుతున్నారు. ముఖ్యమంత్రి రాగానే ఆయన ఆదేశాలతో ఎన్నికలకు నగరా మోగుతుంది. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేస్తుంది. సెప్టెంబర్ నెలలో ఎన్నికలకు వెళ్లేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై పంచాయతీరాజ్ శాఖ అధ్యనం చేస్తోంది. ఇప్పటికే గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల పదవీ కాలం ఫిబ్రవరి 2న ముగిసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన ప్రవేశ పెట్టింది. నాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. అయితే సర్పంచ్ ఎన్నికలు ఇప్పటికే నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వం దాన్ని పోస్ట్ ఫోన్ చేస్తూ వస్తుంది. అయితే రాజకీయ విశ్లేషకులు మాత్రం రుణమాఫీ అనంతరం గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రెండు విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసింది. అలాగే ఆగస్టు నెల చివరి వరకు మూడో విడత రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామి ఇచ్చింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నేతలు పలుమార్లు సర్పంచ్ ఎన్నికలపై సమావేశం అయ్యారు. మాజీలుగా మారిన సర్పంచ్‌లు రోడ్డెక్కారు. తమ హయాంలో అప్పులు చేసి పనులు చేశామని, బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సచివాలయం ముట్టడికి యత్నించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించి అనంతరం కొత్త పాలకవర్గాలు కొలువుదీరితే ఆర్థిక సంఘం నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. కేంద్రం నుంచి వచ్చే నిధులతో సర్పంచ్‌లకు ఉన్న బకాయిలు చెల్లించడం ద్వారా సమస్య నుంచి బయటపడవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా ఎన్నికలు వీలైనంత వేగంగా సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ వర్గాల సమాచారం. ఎన్నికలు పూర్తయిన వెంటనే ఫలితాలు వెలువడగానే కొత్తగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లు అక్టోబర్ మొదటి వారంలో ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది.

## ఖమ్మం గుమ్మానికి తాకిన డ్రగ్స్ భూతం.. డార్క్ వెబ్ ద్వారా ఆర్డర్స్..

**హైదరాబాద్ పెన్ పవర్**తెలంగాణ యాంటి నార్కోటిక్ పోలీసుల ఆపరేషన్ భారీ ఆపరేషన్ చేపట్టారు. డార్క్ వెబ్ ద్వారా డ్రగ్స్ ను ఆర్డర్ చేస్తున్న కన్స్యూమర్లు పట్టుకున్నారు. నార్కోటిక్ టెక్నికల్ వింగ్ ఇచ్చిన సమాచారంతో ఖమ్మం పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. డ్రగ్స్ కు బానిసగా మారిన ఖమ్మం జిల్లాకు చెందిన ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ జూలై 31న డార్క్ వెబ్ ద్వారా డ్రగ్స్ ఆర్డర్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ కోసం క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నగదు చెల్లింపులు చేసినట్టు గుర్తించారు. అస్సాం నుండి స్పీడ్ పోస్టులో డ్రగ్స్ డెలివరీ అయినట్టు నిర్ధారించారు. న్యూస్ పేపర్ లో డ్రగ్స్ చుట్టి ప్లాస్టర్ అంటించి సరఫరా చేశారని తెలిపారు. ఆగస్ట్ 8న డ్రగ్స్ డెలివరీ తీసుకుంటుండగా ఖమ్మం పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# బీజేపీ నేతలకు ఏమైంది...

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, హైదరాబాద్, ఆగస్టు 10 8 ఎంపీ సీట్లు.. 8 మంది ఎమ్మెల్యేలు. ఇది తెలంగాణలో బీజేపీ ట్రాక్ రికార్డ్.. రోజురోజుకు పడిపోతున్న బీఆర్ఎస్ గ్రాఫ్ బీజేపీకి ఓ అవకాశం.. మరి ఆ అవకాశాన్ని బీజేపీ ఏ మేర అందిపుచ్చుకుంటుంది? ఈ క్వశ్చన్‌కు ఆన్సర్ జీరో అని చెప్పాలి. ఎందుకంటే ప్రస్తుతం బీజేపీలోనే కల్లోల పరిస్థితులు ఉన్నాయి. ఎంతలా అంటే ఉన్న ఎనిమిది ఎమ్మెల్యేలు కూడా పార్టీ మీటింగ్‌కు హాజరుకాలేనంత.. ఇంతకీ బీజేపీలో ఏం జరుగుతుంది?భవిష్యత్ ఎన్నికలు, పార్టీ విస్తరణ.. ఈ అజెండాతో బీజేపీ ఓ మీటింగ్‌కు పిలుపునిచ్చింది. ఈ మీటింగ్‌లో పార్టీ ఫ్యూచర్ పరిస్థితేంటో కానీ.. ప్రసెంట్ అయితే ఏం బాగా లేదని తెలుస్తోంది. ఈ మీటింగ్‌కి టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో పాటు ఏకంగా ఏడుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. అటెండ్ అయ్యింది ఒకే ఒక్కరు. ఆయనే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త.. అటు ఎమ్మెల్యేలు రాలేదు.. ఎమ్మెల్సీలూ రాలేదు. దీంతో మరోసారి ప్రచారం మొదలైంది. పార్టీ పెద్దలు, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ పెరిగింది అని.. మరి జరుగుతుంది కదా.. పార్టీ



పెద్దలంతా వచ్చి.. నేతలు రాకపోతేమరి మీటింగ్‌కు ఎందుకు రాలేదు అంటే.. ఒక్కొక్కరిది ఒక్కో రీజన్.. పార్టీ ఆఫీస్‌కు కూత వేటు.. అంటే పిలిస్తే పలికేంత దూరంటో ఉండే రాజాసింగ్ కూడా.. పార్టీ ఆఫీస్ మొఖం చూడలేదు. చాలా రోజులుగా పార్టీ ప్రజాప్రతినిధుల్లో ఓ రకమైన అలక కనిపిస్తోంది. పార్టీ యాక్టివిటీస్‌లో తమను ఇన్‌వాల్వ్ చేయడం లేదని. అందుకే ఈ మీటింగ్‌కు లైట్ తీసుకున్నారనేది టాక్. నిజానికి తెలంగాణలో గతంలో కంటే మంచి పోజిషన్‌లో ఉంది. దానిని మరింత మెరుగుపరుచుకునే చాన్స్ తీసుకోవడం లేదు. ఎందుకంటే త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. ఈ టైమ్‌లో లీడర్సంతా కలిసికట్టగా ఎన్నికలకు రెడీ కావాలి. కానీ ఆ పరిస్థితులు లేవు. హైకమాండ్ కూడా ఇవన్నింటిని పరిశీలిస్తూనే ఉంది. అందుకే ఇలాగైతే కష్టమన్న భావనకు వచ్చినట్టుంది. అందుకే నేరుగా బీఎల్ సంతోష్‌తో పాటు మరికొంత మంది అ?రగ నేతలు ల్యాండ్ అయ్యారు.పార్టీ కార్యక్రమాల్లో ఏం జరుగుతుంది? అంతర్గత వ్యవహారాల్లో ఏం జరుగుతుంది? ఇలా అన్ని అంశాలపై కేంద్ర కార్యాలయానికి రిపోర్ట్స్ అందాలి. కానీ అలా జరగడం లేదనేది కమలనాథుల సర్కిల్స్‌లోనే టాక్ వినిపిస్తోంది. అంతేకాదు అధ్యక్ష బాధ్యతల మార్పు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. అయితే 2028లో రాష్ట్రంలో అధికారంలోకి రావడమే అసలు టార్గెట్ అని తెలుస్తోంది.హైకమాండ్ దూరదృష్టితో ఉంటే.. లోకల్ నేతలు మాత్రం పరస్పర ఆరోపణలు, విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. మీకు మీరే.. మాకు మేమే అనే తీరు అర్ధవంతంగా కనిపిస్తోంది. అధ్యక్ష పదవి కోసం రెండుగా చీలిపోయారు నేతలు. కొత్త, పాత అంటూ రెండు గ్రూప్‌లు కట్టేశారు.. మరి అసలు పరిస్థితేమో ఇలా ఉంది. పార్టీ పెద్దలేమో భారీ ఆశలతో వస్తున్నారు. ఇప్పటికైనా గ్రౌండ్ రియాలిటీ తెలుసుకొని నేతలను చక్కదిద్దకపోతే పరిస్థితులు మెరుగవ్వడం పక్కన పెడితే.. మరింత దిగజారడం ఖాయం.

# దసరా నాటికి కొత్త టీచర్లు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ నల్గొండ, ఆగస్టు 19:** రాష్ట్రంలో దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు. సెప్టెంబర్ చివరి నాటికి డిఎస్సి ద్వారా ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్సి పరీక్షలు ఈనెల 5వ తేదీతో ముగిసాయి. గత 18వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలను 55 కేంద్రాలలో షిఫ్టుల వారీగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. డిఎస్సి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఆయా



ప్రశ్నాపత్రాలకు సంబంధించిన ప్రాథమిక కీ లను ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు. అనంతరం ప్రాథమిక కీ లపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. నిపుణుల కమిటీ అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత ఆయా ప్రశ్నాపత్రాల తుది కీ ఖరారు చేస్తారు.ఈ ప్రక్రియ దాదాపు రెండు వారాలలో ముగియనుంది. ఈసారి ఆన్‌లైన్ విధానంలో డిఎస్సి నిర్వహించిన నేపథ్యంలో తుది కీ ఖరారైన వారం పది రోజుల్లో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంటుంది. అంటే సెప్టెంబర్ నెలలో డిఎస్సి ఫలితాలు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిఎస్సి ఫలితాలు వెలువడిన తర్వాత ఆయా పోస్టులకు 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 12వ తేదీన దసరా పండుగ ఉన్నది. సెప్టెంబర్ చివరి నాటికి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయితే దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు.డిఎస్సి పరీక్షలకు మొత్తం 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 2,45,263(87.61 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 1,61,745 మందికి 1,37,872 (85.24 శాతం), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జిటి) పోస్టులకు 88,005కి 81,053 (92.10 శాతం), లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు 18,211కు 16,092(88.36 శాతం), పిఇటి పోస్టులకు 11,996కు 10,246(85.41 శాతం) మంది హాజరయ్యారు. రాష్ట్రంలో తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్సి పరీక్ష నిర్వహించారు.ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయి కొత్త టీచర్లు విధుల్లో చేరేంతవరకు ప్రస్తుతం ఉన్న టీచర్లను పాఠశాల విద్యాశాఖ సర్దుబాటు చేసింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల తర్వాత కొన్ని పాఠశాలల్లో టీచర్లు ఎక్కువగా ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సమీప పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులను తాత్కాలికంగా సర్దుబాటు చేశారు. కొత్త టీచర్లు వచ్చిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించనున్నారు. కొత్త టీచర్లు విధుల్లో చేరిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయించేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

# ఆరోగ్యశ్రీ కార్డు కోసం కసరత్తు

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, ఆగస్టు 10:




ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యారోగ్యశాఖ కసరత్తు చేస్తున్నది. ఆరోగ్య శ్రీ కార్డుల ఎంపికకు మార్గదర్శకాల తయారీ కోసం త్వరలోనే ఓ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీ మార్గదర్శకాలను తయారు చేయనున్నది. ఎవరిని అర్హులుగా ఎంపిక చేయాలి? పాత కార్డుల అప్‌డేట్, కొత్త పేర్లు ఎంట్రీ, సవరణలు వంటి అంశాలపై ఈ కమిటీ అధ్యయనం చేయనున్నది. దీంతో పాటు రేషన్ కార్డుతో లింక్ కట్ చేస్తూ అందరికీ స్కీమ్ వర్తించేలా నిబంధనలు ఎలా ఉండాలి? అనే అంశాలపై ఈ కమిటీ స్పష్టమైన మార్గదర్శకాలను తయారు చేస్తుందని అధికారులు చెప్తున్నారు. దీంతో పాటు కొత్త వ్యక్తులను గుర్తించేందుకు ఎలాంటి క్రైటేరియాను పొందుపరిచాలి? అనే అంశంపై కూడా స్పష్టత ఇవ్వనున్నారు. ఆరోగ్యశాఖ తయారు చేసే నివేదిక ప్రభుత్వానికి అందజేయనున్నారు. సీఎం అప్రూవల్ తర్వాత ప్రక్రియ మొదలవుతుందని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకోకుండా బీపీఎల్(బిలో పవర్టీ లైన్) కుటుంబాలను ఇన్‌కమ్ సర్టిఫికేట్ ద్వారా గుర్తిస్తూనే, ఫీల్డ్ లెవల్ కమిటీ ద్వారా ఎంక్వయిరీలు చేయించనున్నారు. ఆయా ఫ్యామిలీ ఆర్థిక పరిస్థితి ఏమిటీ? వంటి అంశాలపై కూడా సర్కార్ ఆరా తీయనున్నది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల పై చిలుకు ఆరోగ్యశ్రీ కార్డుల కోసం వెయిట్ చేస్తుండగా, మరో 11 లక్షల దరఖాస్తులు మెంబర్ అడిషన్(అదనపు సభ్యులు చేర్పులు) కోసం పెండింగ్‌లో ఉన్నట్టు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే కార్డులు ఉన్నాళ్లకు అప్‌డేట్ చేస్తూనే, కొత్త కార్డులను పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 54,45,658 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులుండగా, 35,50,496 స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు 89.96 లక్షల కుటుంబాలకు మళ్లీ కొత్త కార్డులు ఇస్తూనే, ఇప్పటి వరకు అసలు పొందని వాళ్లకీ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయనున్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం దాదాపు 3 కోట్ల మందికి ఈ స్కీమ్ వర్తించేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఆరోగ్య శ్రీకి ప్రతి ఏటా దాదాపు రూ.1,100 కోట్లు ఖర్చు అవుతుండగా, కొత్త కార్డుల ద్వారా మరో నాలుగైదు వందల వరకు ఖర్చు పెరుగుతుందని ఆఫీసర్లు అంచనా వేస్తున్నారు.

# యూత్ కాంగ్రెస్ లో ఫైట్...




స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ వరంగల్, ఆగస్టు 10: కాంగ్రెస్ రాజకీయాల్లో ఇదో కొత్త రకమైన పోరు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ముగ్గురు సీనియర్ నేతలకు పరీక్షగా మారాయి. తనయులను గెలిపించుకోవాలని ఓ ఎమ్మెల్యేతోపాటు మరో సీనియర్ నేత? అనుచరుడిని అందలం ఎక్కించాలనే పట్టుదలతో మరో ఎమ్మెల్యే యూత్ కాంగ్రెస్ ఎన్నికను సవాల్‌గా తీసుకున్నారని అంటున్నారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెల 5 నుంచి వచ్చే నెల 5 వరకు యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ఉంటుంది. ఈ ప్రక్రియతో పాటే సంస్థాగత ఎన్నికలు ఉంటాయి. దీంతో ఉమ్మడి జిల్లాలో ఎవరికి వారు పోటాపోటీగా సభ్యత్వ నమోదు చేస్తూ పదవుల కోసం ప్రయత్నిస్తున్నారు.ఐతే హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి మాత్రం తీవ్రంగా పోటీ నెలకొనడం కాంగ్రెస్‌లో చర్చకు దారితీస్తోంది. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి 11 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, వరంగల్, హన్మకొండ, కాజీపేట త్రీ సిటీస్‌లో ఐదుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో మంత్రి కొండా సురేఖతోపాటు ఎమ్మెల్యేలు నాయని రాజేంద్రనాథ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి ఉన్నారు. ఐతే మంత్రి కొండా సురేఖతోపాటు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి యూత్ కాంగ్రెస్ వ్యవహారాల్లో అసలు జోక్యం చేసుకోవడం లేదని చెబుతున్నారు. పార్టీలో యువ నేతలు అంతా తమకు సమానమేనని చెబుతున్న మంత్రి, ఇద్దరు ఎమ్మెల్యేలు ఎవరు గెలిచినా తమకు ఒకే అంటున్నారట.కానీ, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయని రాజేంద్రనాథ్‌రెడ్డి మాత్రం హన్మకొండ యూత్ కాంగ్రెస్ పదవిని సవాల్‌గా తీసుకున్నట్లు చెబుతున్నారు. ఎస్సీలకు రిజర్వు చేసిన ఈ పదవి కోసం ఎమ్మెల్యే నాగరాజు కుమారుడు దిలీప్‌కుమార్‌తోపాటు ఎమ్మెల్యే నాయని అనుచరుడు పల్లకొండ సతీశ్ పోటీ పడుతున్నారు. ఈ ఇద్దరికీ దీటుగా సీనియర్ నేత నమిండ్ల శ్రీనివాస్ కుమారుడు మనోజ్ కూడా పోటీకి సై అంటుండటంతో యూత్ పోరు హోరాహోరీగా మారిందంటున్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పీసీసీ నేత నమిండ్ల శ్రీనివాస్ తమ వారసుల కోసం ప్రచారం చేస్తుండటం ఆసక్తి పుట్టిస్తోంది. నమిండ్ల శ్రీనివాస్ కుమారుడు మనోజ్ పోలీస్ ఉద్యోగానికి కూడా రాజీనామా చేసి యూత్ కాంగ్రెస్ పదవికి పోటీ పడటం చర్చనీయాంశంగా మారింది. ఇక ఎమ్మెల్యే నాగరాజు కుమారుడు దిలీప్ తండ్రి సహకారంతో తన ప్యానెల్ కోసం ప్రచారం చేస్తున్నారు. మరోవైపు వరంగల్ నగరంపై పట్టు కోసం ప్రయత్నిస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తన అనుచరుడు పల్లకొండ సతీశ్‌ను బరిలోకి దింపారు. సతీశ్‌కు మద్దతు కూడగట్టేలా ఎమ్మెల్యే పావులు కదుపుతుండటం యూత్ కాంగ్రెస్ ఎన్నికను ఇంట్రెస్టింగ్ మార్చేసిందంటున్నారు.ఒక జిల్లా యూత్ కాంగ్రెస్ పదవికి ఇద్దరు ఎమ్మెల్యేలు, మరో సీనియర్ నేత తీవ్రంగా ప్రయత్నాలు చేయడంపై కాంగ్రెస్ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. పైగా ముగ్గురూ తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఇతర ఎమ్మెల్యేల సహకారం కోరుతుండటం

పార్టీలో ఆసక్తి రేపుతోంది. పార్టీపై పూర్తిస్థాయిలో ఆధిపత్యం కొనసాగించడం కోసమంటూ యూత్ కాంగ్రెస్ ఎన్నికను అడ్డుపెట్టుకున్న ఎమ్మెల్యేలు.. ప్రత్యర్థి వర్గాల వారిని బెదిరిస్తున్నట్లు విమర్శలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్‌లో ఏళ్ల తరబడి చేసినవారికే అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే నాయని వర్గం ప్రచారం చేయడంతోపాటు కొత్తగా పార్టీలోకి వచ్చి వారికి అవకాశం ఇవ్వొద్దని పిలుపునిస్తోంది. ఇక జిల్లా పరిధిలోని మిగతా ఎమ్మెల్యేలను కలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు తన కుమారుడికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. మొత్తానికి ఏ ఎన్నికకు లేని స్థాయిలో యూత్ కాంగ్రెస్‌పై నేతలు ఫోకస్ పెట్టడమే హాట్‌టాపిక్‌గా మారింది.

## రైతుని 5 కిలోల 'బంగాళాదుంపలు' లంచం అడిగిన ఎస్సై... సస్పెండ్ చేసిన అధికారులు




హైదరాబాద్ పెన్ పవర్ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఓ ఎస్సై లంచంగా ఓ రైతుని 'బంగాళదుంపలు' డిమాండ్ చేశాడు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో అతడిపై సస్పెన్షన్ వేటు పడింది. అయితే ఓ కేసు సెటిల్ చేసేందుకు లంచం డిమాండ్ చేసిన అతడు... కోడ్ పదంగా 'బంగాళదుంప'ను ఉపయోగించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. రామ్ కృపాల్ సింగ్ అనే ఎస్సై ఈ నిర్వాకానికి పాల్పడ్డాడు. ఎస్సై ఫోన్ కాల్‌ను రైతు రికార్డు చేయడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది. ఎస్సై ఆడియో వైరల్‌గా మారింది.కన్నౌజ్ జిల్లా సౌరిఖ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భావల్‌పూర్ చౌకీలో అతడు విధులు నిర్వహిస్తూ ఈ నిర్వాకానికి పాల్పడ్డాడని, దీంతో అతడిని కన్నౌజ్ ఎస్పీ అమిత్ కుమార్ ఆనంద్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారని అధికారులు ప్రకటించారు. ఈ ఘటనలో సదరు ఎస్సైపై శాఖాపరమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించినట్లు వెల్లడించారు. కన్నౌజ్ సిటీ సర్కిల్ అధికారి కమలేశ్ కుమార్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలను అప్పగించారు.కాగా వైరల్ ఆడియోలో ఆ ఎస్సై బాధిత రైతుని 5 కిలోల 'బంగాళాదుంపలు' అడగగా.. తాను అన్ని ఇవ్వలేనని రైతు సమాధానం ఇచ్చాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఎస్సై తన ఉద్దేశాన్ని అర్థమయ్యేలా చెప్పాడు. ఆ రైతు 2 కిలోలు ఇస్తానని అన్నాడు. పోలీసు అధికారి కోపం తెచ్చుకుని తన అసలు డిమాండ్‌ను నొక్కి చెప్పాడు. దీంతో ఫైనల్‌గా 3 కిలోలు తీసుకునేందుకు ఎస్సై ఒప్పుకున్నాడు.

## జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్... ఇద్దరు జవాన్ల వీరమరణం



హైదరాబాద్ పెన్ పవర్జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్‌లో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఆర్మీ జవాన్లు వీరమరణం పొందారు. ఒకరు గాయపడ్డారు. అనంత్‌నాగ్ జిల్లా కోకెర్‌నాగ్‌లోని అహ్లాన్ అటవీ ప్రాంతంలో శనివారం మధ్యాహ్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని శ్రీనగర్‌లోని 'చినార్ కార్ప్స్ ఆఫ్ ఇండియన్ ఆర్మీ' ఎక్స్ వేదికగా ప్రకటించింది.ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారం అందడంతో భద్రతా బలగాలు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయని, గాలింపు చేపడుతున్న బృందాన్ని ట్రాప్ చేసి ఉగ్రవాదులు కాల్పులు జరిపారని అధికారులు వివరించారు. ఇద్దరు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారని భావిస్తున్నట్లు తెలిపారు. గాయపడ్డ ముగ్గురు సైనికులను సమీపంలోని హాస్పిటల్‌కు తరలించగా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని, ఒకరు చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సాధారణ పౌరులు కూడా గాయపడ్డారని, ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని వివరించారు.కాగా గత కొన్ని నెలలుగా జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఉనికి పెరిగింది. దీంతో ముష్కర మూకలను తుదముట్టించడమే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి.

# సుంకిశాల సైడ్ వాల్ కూలిన ఘటనపై సమగ్ర దర్యాప్తుకు సీపీఎం డిమాండ్

**రిటైనింగ్ వాల్ కూలిన ప్రాంతాన్ని పరిశీలించిన సీపీఎం బృందం**

**పనులు గడువులోగా పూర్తి చేయకపోవడం వల్లే కూలిందన్న సీపీఎం**

**ప్రభుత్వం నిర్మాణ పనులను పర్యవేక్షించాలని సూచన**



హైదరాబాద్ పెన్ పవర్సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ కూలిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని సీపీఎం నేత జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. రిటైనింగ్ వాల్ కూలిన ప్రాంతాన్ని సీపీఎం ప్రతినిధి బృందం శనివారం పరిశీలించింది. అనంతరం జూలకంటి మాట్లాడుతూ... నిర్మాణ కంపెనీ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయలేదని, దీంతో ఇది కూలిపోయిందని ఆరోపించారు. దీనికి మెగా ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీదే బాధ్యత అన్నారు. దీని నిర్మాణ పనులను ప్రభుత్వం నిత్యం పర్యవేక్షించడం లేదని ఆరోపించారు. రిటైనింగ్ వాల్ కూలిపోయిన సమయంలో అక్కడ పని చేసేవారు లేరని, అందుకే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నారు. నిర్మాణ సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. వరదలు పైనుంచి వస్తున్నప్పుడు సిమెంట్ పనులు చేయడంతో పాటు సరిగా క్యూరింగ్ కూడా కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పనులను పర్యవేక్షించాలని సూచించారు.

# దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారంలో 9 కేసులు నమోదు!

వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ కుటుంబ వ్యవహారం రచ్చ రచ్చ
దువ్వాడ మరో మహిళతో కలిసి ఉంటున్నాడని భార్య ఆరోపణ
భార్యను ఇంట్లోకి రానివ్వని దువ్వాడ!
పరస్పరం కేసులు పెట్టుకున్న వైనం



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం కొన్ని రోజులుగా మీడియాలో పతాక శీర్షికలకు ఎక్కింది. దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో కలిసి ఉంటున్నాడంటూ ఆయన భార్య వాణి, కుమార్తె హైందవి మీడియాకెక్కడం తెలిసిందే. తాజాగా దువ్వాడ కుటుంబ వ్యవహారానికి సంబంధించి టెక్కలి పోలీస్ స్టేష్ లో 9 కేసులు నమోదయ్యాయి. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, భార్య వాణి, కుమార్తె హైందవిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. దువ్వాడ శ్రీనివాస్.... తన భార్య వాణి, కుమార్తె హైందవిపై ఫిర్యాదు చేయగా.... వారు కూడా దువ్వాడపై ఫిర్యాదు చేశారు. ఇప్పటికే టెక్కలిలోని దువ్వాడ నివాసం వద్ద పోలీసులు మోహరించారు. కాగా, గత అర్ధరాత్రి దువ్వాడ ఇంటి వద్ద హైడ్రామా నెలకొంది. గత రెండ్రోజులుగా భార్య వాణిని, కుమార్తె హైందవిని ఇంట్లోకి వచ్చేందుకు ఎమ్మెల్సీ దువ్వాడ అనుమతించడంలేదు. నిన్న రాత్రి 9 గంటల వరకు వాణి, హైందవి మూసి ఉంచిన గేట్ల వద్ద ఎదురుచూసి అక్కడ్నించి వెళ్లిపోయారు. గంట తర్వాత వారు మళ్లీ అక్కడికి రాగా, ఓ గేటు తెరిచి ఉంచడంతో వారిద్దరూ ఇంట్లోకి ప్రవేశించారు.

అయితే, ఎమ్మెల్సీ దువ్వాడ తీవ్ర ఆగ్రహంతో వారిపై దాడికి యత్నించారు. అక్కడే ఉన్న పోలీసులు ఆయనను అడ్డుకుని లోపలికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా దువ్వాడ సోదరుడికి... వాణి, హైందవిలకు మధ్య వాగ్వాదం జరిగింది. "ఆడవాళ్లకు ఉండాల్సిన లక్షణాలే లేవు" అంటూ దువ్వాడ సోదరుడు వ్యాఖ్యానించగా... "నీకు ఉంది మగవాళ్లకు ఉండాల్సిన లక్షణం!" అంటూ దువ్వాడ భార్య వాణి దెప్పిపొడిచారు.

దువ్వాడకు, భార్య వాణికి గత ఏడాది కాలంగా వివాదం నడుస్తోంది. రహదారి పక్కనే కొత్త ఇల్లు నిర్మించుకున్న దువ్వాడ... అందులో మరో మహిళతో కలిసి ఉంటున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

# అధికారుల నిర్వాకం... ప్రజా ధనం దుర్వినియోగం



**హైదరాబాద్ పెన్ పవర్** ప్రతి 5 ఏళ్లకు ఒకసారి ప్రజ ప్రభుత్వాలు ఏర్పాటవుతుంటాయి. అయితే ఆ ప్రభుత్వాలను నడిపించే అధికర వ్యవస్థ మాత్రం మారదు. రిటైర్మెంట్ వరకు ప్రభుత్వ శాఖల్లోనే కొనసాగుతుంటారు. ఈ క్రమంలో ప్రభుత్వ శాఖల్ని నడిపించే అధికారులు మాత్రం మారుతుంటారు. ఓ అధికారి ఆలోచనల్ని కొనసాగించడానికి మరో అధికారి సుముఖత చూపించక పోవడం వల్ల కోట్లాది రుపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతోంది.

తాజాగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో జరిగిన మార్కఫ్ ఉదంతమే ఇందుకు ఉదాహరణగా నిలుస్తుంది. మార్కెటింగ్ శాఖాధిపతిగా ప్రస్తుత సిఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్న ఉన్న సమయంలో మార్కఫ్ పేరుతో ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ఏర్పాటు చేవారు. వ్యవసాయ మద్దతు ధరలకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి వాటిని నామమాత్రపు మార్జిన్లతో విక్రయించే యోచనతో దీనిని ఏర్పాటు చేశారు. 2021లో మొదలైన ఆలోచన 2022నాటికి కార్యరూపం దాల్చింది. 2022 డిసెంబర్లో ప్రద్యుమ్నకు బదిలీ కావడంతో మార్కఫ్ అటకెక్కింది. ఆయన తర్వాత బాధ్యతలు చేపట్టిన ఐఎఫ్ఎస్ అధికారి రాహుల్ పాండే దాని మీద ఆసక్తి చూపించలేదు. అనవసరమైన వ్యవహారంగా భావించారు. అప్పటికే దాని మీద పెట్టిన కోట్లాది రుపాయలు వృధా అయ్యాయి. కోట్లాది రుపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్యాకింగ్ యూనిట్లు, గోడౌన్లు నిరుపయోగంగా మారాయి. లాభసాటి వ్యాపారం కోసం ప్రారంభించిన సంస్థ అధికారుల ఈగో సమస్యలతో అర్ధాంతరంగా అటకెక్కింది. మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించని సమయంలో మార్క్ ఫెడ్ ద్వారా కనీస గిట్టుబాటు ధరలకు మినుములు, కందులు, ధాన్యం, బెల్లం వంటి ఉత్పత్తులను కొనుగోలు చేసి వాటిని ప్యాక్ చేసి రిటైల్ విక్రయాలు చేపట్టాలనేది ఆలోచనతో దీనిని ఏర్పాటు చేశారు. రైతుల నుంచి మద్దతు ధరకు ఉత్పత్తులు కొనుగోలు చేయడం ద్వారా వారికి మేలు చేయడంతో పాటు వాటిని నిల్వ చేసి ప్రభుత్వమే మార్కెట్లలో విక్రయించాలనే ఉద్దేశంతో ఈ సంస్థ ఏర్పాటైంది. కోవిడ్ సమయంలో మార్కెట్లో నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్, ఆహార ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరిగిపోయిన సమయంలో ప్రభుత్వమే నేరుగా ఆహార ఉత్పత్తులను విక్రయించాలని ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం గొడౌన్లు, ప్యాకింగ్ యూనిట్లను ఏర్పాటు చేశారు. దాదాపు ఏడెనిమిది నెలలపాటు సాగిన మార్కఫ్ వ్యాపార లావాదేవీల్లో నెలకు రూ.రెండుకోట్ల రుపాయల టర్నోవర్ జరిగేది. రైతు బజార్లు, టీటీడీ, ఐసిడిఎస్ వంటి సంస్థలకు రాగులు, బియ్యం, బెల్లం, శనగపప్పు, కందులు వంటి వాటిని సరఫరా చేశారు. ఇందుకోసం అయా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ప్రతి జిల్లాలో విక్రయాల కోసం స్టాక్ పాయింట్లను, గోడౌన్లను ఏర్పాటు చే?శారు. ఇందుకోసం రూ.10కోట్ల రుపాయల ప్రభుత్వం ఖర్చు చేసింది. మార్కఫ్ వ్యవహారంలో కనీసం రెండున్నరేళ్ల పాటు వ్యాపార లావాదేవీలు జరిగితే వ్యాపారం లాభాల బాట పడుతుందని సంస్థను ఏర్పాటు చేసే సమయంలో అంచనా వేశారు. కానీ ఏనిమిది నెలలు కూడా దానిని నడపలేదు. ఈ క్రమంలో ప్రజల డబ్బు వృధా అవుతుందని అధికారులు ఆలోచించలేదు. విజయ బ్రాండ్ తరహాలో బియ్యం, కందిపప్పు, మినుములు, బెల్లం, రాగులు వంటి ఉత్పత్తుల్ని మార్కెట్ ధరలకంటే తక్కువకే విక్రయించే అవకాశం ఉండేది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు బజార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ కాంప్లెక్స్లలో రిటైల్ ఔట్లెట్లను ఏర్పాటు చేస్తే ప్రజలకు చౌకధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు లభించేవి. ఈ ఆలోచన మంచిదే అయినా ఒకరు ప్రారంభించిన ఆలోచనను మరొకరు కొనసాగించడానికి బ్యూరోక్రసీ ఇష్టపడకపోవడమే అసలు సమస్యగా కనిపిస్తోంది. నాణ్యమైన బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో మార్కఫ్ కార్యక్రమాలు కొనసాగి ఉంటే ప్రజలకు మేలు జరిగి ఉండేది. మార్కఫ్ లావాదేవీలు నడిచిన సమయంలో కందులు కిలో రూ.100కు కొని వాటిని గ్రేడింగ్ చేసి రూ.120కు రైతు బజార్లలో విక్రయించేవారు. టీటీడీకి శనగలు సరఫరా చేసేవారు. ఐసీడీఎస్కు రాగులు, రాగిపిండి సరఫరా చేసేవారు. కనీస మద్దతు ధరలకు కొన్న వ్యవసాయ ఉత్పత్తులను నామమాత్రపు మార్జిన్కు మార్కెట్లలో విక్రయిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. దీని ద్వారా కొంతమందికి ఉపాధి లభించేది. 2022లో వ్యవసాయ మంత్రి కన్నబాబుకు స్థాన చలనం కలగడం, మార్కెటింగ్ శాఖ నుంచి ప్రద్యుమ్న మారిపోవడంతో ప్రాధాన్యతలు మారిపోయాయిఏపీ ప్రభుత్వ శాఖల్లో ఇప్పుడు కన్సల్టెన్సీల దందా నడుస్తోంది. ప్రతి శాఖలో కన్సల్టెంట్లు చొరబడటం ఏదో ఒక కొత్త ఆలోచనతో శాఖాధిపతుల్ని ఒప్పించడం అందులో కమిషన్లు కొట్టేయడం పరిపాటిగా మారిందివ్యవసాయ అనుబంధ శాఖలో సేవలు అందించిన ఓ అంతర్జాతీయ కన్సల్టెన్సీకి గత ప్రభుత్వంలో నెలకు రూ.22లక్షల రుపాయలు చెల్లించినట్టు తెలుస్తోంది. సంబంధిత శాఖలో ఉన్న సీనియర్ అధికారులు, జేడీ స్థాయి అధికారులు రిటైర్మెంట్ వయసుకు దగ్గర్లో ఉండటంతో శాఖాధిపతులు ఈ కన్సల్టెంట్ల సేవలకే మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ అధికారుల్లో ఆధునికత సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేకపోవడం కూడా దీనికి ఓ కారణంగా కనిపిస్తోంది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారాన్ని తిరిగి కన్సల్టెంట్లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ల రూపంలో కొత్త ఆలోచనలకు వాడుకుంటున్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేసిన కన్సల్టెన్సీ నెలకు రూ.22లక్షలు బిల్లులు చెల్లించి ఆ శాఖకు ఏమి సేవలు అందించింది అనేది మాత్రం ఎవరికి తెలీదు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఈ తరహా తంతు పరిపాటిగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.